రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

మార్చి 11, 2014

## ఎం.పీ.లు, ఎం.ఎల్.ఎ. లపై త్వరితగతిన కోర్టు విచారణ

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

పబ్లిక్ ఇంటరెస్ట్ ఫౌండేషన్ అనే ఒక ప్రభుత్వేతర సంస్థ (ఎన్.జి.ఒ) నమోదు చేసిన పిటిషనుపై సుప్రీం కోర్టు తాత్కాలిక ఆదేశాన్ని ఇచ్చిన్నది. దిని ప్రకారము లంచం మరియు ఇతర తీవ్ర నేరాలలో ఆరోపితులైన ఎం.పి.లు, ఎం.ఎల్.ఎ. లలో ఎవరికయితే రెండు లేక మూడు సంవత్సరాలు శిక్ష పడే అవకాశముందో అటువంటి కేసులను రొజు వారిగా విని కేసు నమోదైన సంవత్సరము లోపలే పూర్తి చేయాలని ఆదేశించినది. ఒకవేళ అది సంవత్సరం లోపు పూర్తీ కాకపోతే ఆ కేసుకు సంబంధించిన జడ్జి హైకోర్ట్ న్యాయమూర్తికి ఆలస్యానికి గల కారణాలను వివరిస్తూ సమాధానము ఇవ్వాలి.

భారత దేశ రాజకీయాలలో నేర చరిత్ర పెద్ద సమస్యగా పరిణమిస్తున్నది. ఇక్కడ చింతించాల్సిన విషయము ఏమిటంటే నేర ప్రవృత్తి, నేర ఆరోపణలను ఎదుర్కొనే వారికే రాజకీయ పార్టీలు స్వాగతం పలుకుతున్నాయి. చట్ట సభలకు ఎన్నికయ్యే వ్యక్తులను చూస్తే ప్రజలలో రాజకీయాలు అంటేనే ఒకరకమైన భయము కలుగుతున్నది. ఎన్నికల సంఘం మరియు న్యాయ సంఘం దీనికి ఒక సరళమైన పరిష్కారాన్ని సూచించాయి. ఎవరిపై అయితే నేరారోపణలు ఉన్నాయో వారిని అభ్యర్థులుగా నిలబెట్టకూడదు అని సూచించాయి. రాజ్యాంగము మరియు ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం ఎవరిపై అయితే శిక్షింపబడుతారో వారు అభ్యర్థులుగా అనర్హులు, కానీ నేరారోపనాను ఎదుర్కొంటున్న రాజకీయపేత్తలకు అది వర్తించదు. దీనివలన న్యాయ ప్రక్రియకు, ప్రజాభిప్రాయమునాకు పొంతన లేకుండా పోయింది.

ఈ విషయముపై చాల రాజకీయ పార్టీలు చర్చించిన తరువాతకూడా ఎటువంటి సమాధానం కనిపెట్టలేకపోయారు. న్యాయ పరిధిలో నేరము రుజువయ్యేంతవరకు ఎటువంటి వ్యక్తిని అయినా నిర్దోషిగా పరిగణించాలని రాజకీయ పార్టీలు వాదించుచున్నాయి.    కాబట్టి కేసు నమోదు అయిన వ్యక్తిని మనము

నేరస్తుడుగా పరిగణించలేము. శాంతి భద్రతలు రాష్ట్రానికి సంబంధించిన విషయము అని మరియు మన దేశములో ఉన్న కుట్రపూరిత రాజకీయము వలన ప్రతిపక్ష అభ్యర్థులపై ఎటువంటి కేసులైన పెట్టె అవకాసము ఉన్నది అని వారు వాదిస్తున్నారు. నేరారోపణ చేసేటప్పుడు కోర్టు తనకు కనిపించినదాన్ని బట్టే అది నిర్ధారిస్తుంది. దీనివలన ఈ విధానము అంతా తప్పుత్రోవ పడుతున్నది.

మేము ఎన్.డి.ఎ. ప్రభుత్వములో ఉన్నప్పుడు ఒక మధ్యదారి కనిపెట్టేందుకు కృషి చేసినాము. మేము కొన్ని నేరాలను ఎన్నుకొని ఒక బిల్లును తయారు చేసినాము. ఆ బిల్లు ప్రకారము ఆ నేరాలలో ఉన్న వారు మాత్రమే ఎన్నికలలో నిలబడేందుకు అనర్హులు అవుతారు. ఎన్.డి.ఎ. మద్దతు ఉన్న ఈ బిల్లును కూడా ఇతర రాజకీయ పార్టీలు తిరస్కరించాయి.

అయితే దీనికి సమాధానము ఏమిటి? అయితే మన వ్యవస్థ ఒక మూగ ప్రేక్షకుడుగా ఎలా ఉంటున్నది? మన సుప్రీం కోర్టు దీనికి సమాధానము కనుక్కునేదానికి ఒక ప్రయాసము చేసినది. ఒక వ్యక్తి నేరస్తుడు అని రుజువయ్యేంతవరకు నిర్దోషి గానే పరిగణించాలి అన్న సిద్ధాంతాన్ని గౌరవిస్తుంది. కావాలని నమోదు చేసిన చార్జి షీట్లకు ఇది ఒక ఫిల్టర్గా పనిచేస్తుంది. ఇది చార్జ్ షీట్ నమోదు అయిన మాత్రాన వారిని అనర్హులుగా పరిగణించదు. కాని అదే కాలములో ఏ రాజకీయనాయకుడు అయినా ఎం.పీ. అయినా ఎం.ఎల్.ఎ అయినా ఈ కేసు విషయములో ఆలస్యము అయ్యేందుకు కారణ భూతులు కాకూడదు. అతను ప్రజాసేవలో ఉన్నాడు కాబట్టి అతనిని శంకించడము మంచిది కాదు. త్వరితగతిన ఈ ఆరోపణ పూర్తి అయ్యేందుకు కృషి చెయ్యాలి. బలమైన కారణాలు ఉంటె తప్ప, ఏ వివాదాన్ని అయినా ఒక సంవత్సారము లోపలే పూర్తి చేయాలి.

ఏ వ్యక్తి అయినా తన నేరము రుజువు అయ్యేంతవరకు నిర్దోషి అన్న విషయయాన్ని సుప్రీం కోర్టు మరోసారి నిర్ధారించినది. కాని ఎన్నికైన ప్రజాప్రతినిధులను నిశిత పరిశీలనలో ఉంచినది. నేను ఈ ఆదేశాన్ని స్వాగతిస్తున్నాను. ఇది సరైన మార్గాములో ఒక ముందడుగు.

***